

దివంగత నేత రాజీవ్ గాంధీకు డా.దువ్వాడ నివాళులు

విశాలాంధ్ర - పలాస : దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా న్యూ ఢిల్లీలోని రాజీవ్ గాంధీ స్మారక సిన్ హమ్ వీర్ భూమిలో బుధవారం ప్రముఖ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ దువ్వాడ జీవితేశ్వరరావు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం దేశం అభివృద్ధి బాటలో నడుస్తుందంటే ఆయన పాలనలో వేసిన బీజాలేనని, సాంకేతికతను అందిపుచ్చుకున్నారని గుర్తు చేశారు. దేశం కోసం ప్రాణాలర్పించిన గొప్ప నేత రాజీవ్ అని కొనియాడారు. ఈయనతో పాటు సుప్రీంకోర్టు సీనియర్ అడ్వకేట్ కృష్ణస్వామి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ కన్వీనర్ పొన్నం రవీందర్, నవీన్ సింగ్,రాకేష్ లోడి ఉన్నారు.

రహదారిపై ప్రమాదాలు, నేరాల నివారణకు కృషి చేయాలి

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : జాతీయ రహదారి మార్గంలో ప్రత్యేక కార్యాచరణతో ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలి అని జిల్లా ఎస్పి కెవి మహేశ్వర రెడ్డి సూచించారు. హైవే రోడ్డు మార్గంలో ట్రాఫిక్ నియంత్రణ, ప్రమాదాలు, నేరాలు నివారణ, సహాయక చర్యలు, రహదారి భద్రత, అత్యవసర సమయంలో స్పందించడం, హైవే పెట్రోలింగ్ సిబ్బంది నిర్వర్తించవలసిన విధులు తదితర అంశాలపై బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో హైవే పెట్రోలింగ్ సిబ్బంది, హైవే పోలీసు స్టేషన్ సంబంధిత పోలీసు అధికారులతో జిల్లా ఎస్పి కెవి మహేశ్వర రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ హైవే పెట్రోలింగ్ వాహనాలు తిరిగే ప్రదేశాలు, సిబ్బంది,వారి విధి విధానాలు తదితర అంశాలపై జిల్లా ఎస్పి ఆరా తీశారు.రహదారిపై నేరాలు ప్రమాదాలను నివారించడం, ప్రయాణికులకు సహాయం అందించడం హైవే పెట్రోలింగ్ సిబ్బంది ముఖ్యమైన విధి అని ఆ దిశగా అప్రమత్తంగా ప్రతి ఒక్కరు విధులు నిర్వర్తించాలన్నారు. వాహనాల నిర్వహణ (మెంటెనెన్స్) సక్రమంగా ఉండాలన్నారు. రోడ్డుకు ఇరువైపలా లారీలు, ఇతర భారీ వాహనాలు పార్కింగ్ లేకుండా చూడాలని, కేటాయించిన పార్కింగ్ ప్రదేశాల్లో వాహనాలు పార్కింగ్ చేసేలా చూడాలన్నారు.సర్వీస్ రోడ్డు మార్గంలో వాహనాలు వ్యతిరేక దిశలో (రాంగ్ రూట్) వచ్చే వాహనాలు నియంత్రించాలని తెలిపారు. హైవే మార్గంలో ధాభ, హెూటల్ నిర్ణీత సమయానికి క్లోజ్ చేయించాలన్నారు. వేకువజామున సమయంలో టోల్ ప్లాజ్, చెక్ పోస్టులు వద్ద వాహన చోదకులకు నిరంతరం ఫెష్ వాష్ కార్యక్రమం జరిపించాలని పేర్కొన్నారు.ప్రమాద నివారణ చర్యల్లో భాగంగా ప్రమాద హెచ్చరిక, మలుపు, అతి వేగాం నియంత్రణ సూచిక బోర్డులు,స్టాపర్స్ సోలార్ బ్లింకర్స్ నిర్వహణ సక్రమంగా ఉండేలా హైవే అథారిటీ వారి సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. విధుల్లో ఉన్న సిబ్బంది రేడియం జాకెట్లు తప్పక దరించాలని ఆదేశించారు.రోడ్లల పై ట్రాఫిక్ క్రమబద్ధంగా నిర్వహించడం, ట్రాఫిక్ జామ్లను నివారించడం వంటివి హైవే పెట్రోలింగ్ సిబ్బంది బాధ్యతగా నిర్వర్తించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలను జరిగే సమయంలో వెంటనే ప్రమాద ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు, క్షతగాత్రులను దగ్గరలో హాస్పిటల్ కు 108 అంబులెన్స్ సహకారంతో తీసుకువెళ్లాలని తెలిపారు. రోడ్డుపై ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే,హైవే పెట్రోలింగ్ సిబ్బంది వెంటనే స్పందించి సహాయం అందించాలన్నారు.హైవే పెట్రోలింగ్ సిబ్బంది ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన వారిని గుర్తించి రహదారి భద్రత నియమాలు పై అవగాహన కల్పించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు ఎస్పి కెవి రమణ, డిఎస్పీలు సిహెచ్ వివేకానంద్, ఎం.వి.అప్పారావు, సీఐలు పైడిపు నాయడు, అవతారం, శ్రీనివాస్, విజయ కుమార్, తిరుపతి రావు, శ్రీనివాస రావు, జె. శ్రీనివాస్, ఆర్ఐ కె.నర్సింగ రావు,ఎస్సైలు,హైవే పెట్రోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరూ యోగా పై దృష్టి సారించాలి : జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : గ్రామ స్థాయి నుండి పెద్ద ఎత్తున యోగాలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పిలుపునిచ్చారు. బుధవారం అరసవల్లి శ్రీ సూర్య నారాయణ స్వామి వారి దేవాలయంలో యోగా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో పెద్ద ఎత్తున నిర్వహించ తలపెట్టిన యోగా కార్య క్రమం విజయవంతం అయ్యే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మే 21 నుండి జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్రా కార్యక్రమాలు జరుగుతాయన్నారు. యోగాంధ్రా కార్యక్రమాలు గ్రామ స్థాయి నుండి జరుగుతాయని, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మే 21 నుంచి జూన్ 21 వరకు గ్రామ, మండలం, మున్సిపాలిటీలలో జరుతుంటాయని, వీరికి ఒక యోగా టీచర్ శిక్షణ ఇస్తారన్నారు. ప్రతీ ఒక్కరూ యోగాపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. క్విట్ ఇండియా, క్విట్ ఆంధ్ర ఉద్యమంలా యోగాను తీసుకువెళ్లాలన్నారు. ప్రతీ ఒక్కరూ యోగాంధ్రా వెబ్ సైట్ లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ వారం రోజులు జిల్లా స్థాయిలో, వచ్చే వారం రోజులుగా మండల స్థాయిలో, మూడవ వారం గ్రామ స్థాయిలో ఉంటుందన్నారు. యోగాపై డిబేట్, వ్యాసరచన, తదితర పోటీలు ఉంటాయన్నారు. పర్యాటక ప్రాంతాలు, బీచ్‌లో యోగా కార్యక్రమం ఏర్పాటుకు ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. అందరూ కుటుంబాలతో యోగాలో పాల్గొనాలన్నారు. నేటి నుండి నెల రోజులు పాటు యోగా కార్యక్రమాలు ఉంటాయన్నారు. యోగాపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఎపిలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించ తలపెట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని శ్రీకాకుళం శాసన సభ్యులు గొండు శంకర్ పిలుపునిచ్చారు. యోగాంధ్ర కార్యక్రమాలు గ్రామ స్థాయి నుండి నిర్వహించడం జరుతుందన్నారు. యోగాంధ్ర ను ఇక్కడ నుండే ప్రారంభిస్తున్నామన్నారు. ప్రజలంతా పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర రావు, ఆర్డీఓ కె.సాయి ప్రత్యూష, మున్సిపల్ కమిషనర్ పివివిడి ప్రసాదరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అనిత, యోగా టీచర్లు పాండ్రంకి మురళి కృష్ణ, తంగి స్వాతి, ఎ.గాయత్రి, రామారావు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా అధ్యక్షులు దృష్టికి రోడ్ సమస్య

విశాలాంధ్ర - కొత్తూరు : వాణిజ్య కేంద్రం నివగాం. వద్ద ఆర్ అండ బి రహదారి మీద గత 6 సంవత్స రాలుగా 3 నుండి 4 అడుగుల గుంతలు పుద్చుక పోవడం వలన ప్రజలు, విధులలో వున్నా గ్రామస్తులు దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారు తమ గోడు ను వారు ఇదే దారిన బుధవారం వెళు _న్న బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వర్ రావు దృష్టికి గ్రామస్తులు తీసుకువెళ్ళారు. రోడ్డు యత్తూ ను. పెంచి ఇరు వైపుల కాలువలు నిర్మిస్తే ఈ సమస్య తీరుతుంది అని వారు అన్నారు తక్షణమే బీజేపీ నేత సిరిపురం స్పందించి బాదితుల ముందే ఆర్అండ్‌బి అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు నివగాం ప్రాధాన రోడ్ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లి.నిదులు మంజూరుకు కృషి చేస్తానని గ్రామస్తులు కు సిరిపురం మాటిచ్చారు. ఆయనతో పాటు కొత్తూరు మండల అధ్యక్షులు బురదా భాస్కరరావు బీజేపీ నాయకులు మండ రామ్మూర్తి పంతులు సర్పంచ్ టంకాల రమణారావు, రాడ బోదమ్మ, అప్పలరాజు, నివగాం గ్రామస్తులు ఉన్నారు.

రీ సర్వేను వేగవంతం చేయాలి

విశాలాంధ్ర - కవిటి : రీ సర్వేను వేగంగా నిర్వహించాలని తహసీల్దార్ బెహరా మురళీ మోహన రావు అన్నారు. ఈ మేరకు బుధవారం డి.గొనప పుట్టుగలో జీడితోటల్లో జరుగుతున్న రీ సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని సరిహద్దులు గుర్తింపులో రైతుల మధ్య తగాదాలు రాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. అలాగే సిబ్బందికి పలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్లు, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

కర్తలిలో జెమ్స్ ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - సోంపేట/కంచిలి : కంచిలి మండలం కొల్లూరు పంచాయతీ కర్తలి గ్రామంలో బుధవారం శ్రీకాకుళం జెమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి పైల లక్ష్మినారాయణ, గ్రామపెద్దల సమక్షంలో ఎంపీపీ పైల దేవదాసురెడ్డి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఎంపీపీ స్వయంగా కంటిచూపు పరీక్షలు జరిపించుకున్నారు. అనారోగ్య బాధితులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు ఉచితంగా అందజేశారు. పలు విభాగాలకు చెందిన వైద్యులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సూర్యనారాయణరెడ్డి, టీడీపీ నేత బి.రమేష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వాహనాల నిలుపుదలతో రాకపోకలకు అంతరాయం

విశాలాంధ్ర - జలుమూరు : మండలం చల్లవానిపేట ప్రధాన రహదారి ప్రక్కన అనేక వాహనాలు నిలుపుదల చేయడంతో ఒడిస్సా ఆంధ్ర ప్రధాన హైవే రహదారి వైపు ప్రయాణం చేసే ప్రయాణికులు వాపోతున్నారు. నరసన్నపేట నుండి పర్లాకిమిడి ప్రధాన రహదారి నిరంతరం అనేక వాహనాలు రద్దీతో ఉంటుందని ప్రధాన రహదారిపైనే వాహనాలు నిలుపుదల చేయడం రాకపోకలకు అంతరాయ ఏర్పడుతుందని పలువురు ప్రయాణికుల ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు పరిశీలించి హైవే రహదారులపై చిన్న వ్యాపారులు వాహన నిలుపుదలలు అరికట్టాలని కోరుతున్నారు.

ఆదర్శ పాఠశాలలో అడ్మిషన్ పొందాలి

విశాలాంధ్ర - కవిటి : మండలంలోని రాజపురం ఆదర్శ పాఠశాలలో 6వ తరగతిలో ప్రవేశానికి ఎంపికైన విద్యార్థులు అడ్మిషన్ పొందాలని ప్రిన్సిపాల్ ఎం.ఈశ్వరరావు తెలిపారు. ఈ ప్రవేశాలకు ఏప్రియల్ 21వ తేదీని ప్రవేశ పరీక్ష నిర్వహించగా 208 మంది హాజరై పరీక్ష రాయడం జరిగింది. ప్రవేశ పరీక్షలో ప్రతిభ ఆధారంగా మరియు రోస్టర్ పద్ధతిని అనుసరించి అర్హుల జాబితాను పాఠశాల నోటీస్ బోర్డులో ఉంచడం జరిగిందని అర్హులైన విద్యార్థులు తమ వివరాలతో వచ్చి అడ్మిషన్ పొందాలని కోరారు.

హుకుంపేట సంబరాల్లో జెడ్పీ చైర్‌పర్సన్, ఎంపీపీ

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట మండలం కొర్లాం గ్రామ పంచాయతీ హుకుంపేటలో జరుగుతున్న శ్రీపెద్దమ్మతల్లి, శ్రీనీలమ్మతల్లి అమ్మవార్ల సంబర మహోత్సవాల్లో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు పాల్గొన్నారు. అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామపెద్దలు తీర్థ ప్రసాదాలు అందజేసి సత్కరించారు. మండల పరిషత్ నిధులతో సంబరాలు సందర్భంగా గ్రామానికి అందించిన మంచినీటి వాటర్ ట్యాంక్‌ను ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు పైడి పట్టాభి, తామాడ మోహన్, బంగారు పాపారావు, కర్రి జగదీష్, సూరాడ పాపారావు పాల్గొన్నారు.

బాడీ బిల్డింగ్ పోటీల్లో కవిటి కుర్రాడు ప్రతిభ

విశాలాంధ్ర - కవిటి : శ్రీకాకు ళంలో మంగళ వారం రాత్రి ఐబిబి ఫెడరేషన్ నిర్వహించిన జోనల్ స్థాయి బాడీ బిల్డింగ్ పోటీలలో జూనియర్ విభాగంలో కవిటి గ్రామా నికి చెందిన మండల రోహిత్ మొదటి స్థానం కైవసం చేసుకున్నాడు. అదే సమయంలో 75 కేజీల విభాగంలో 2వ స్థానంలో నిలిచి ట్రోఫీని కైవసం చేసుకున్నాడు. అందుకు శ్రీకాకుళం బాడీ బిల్డింగ్ అసోషియేషన్ సభ్యులు, ఇచ్ఛాపురం బాడీ బిల్డింగ్ సభ్యులు, కవిటి జిమ్ కోచ్ దుదిష్టి తదితరులు అభినందనలు తెలిపారు.

తెలుగుదేశంతోనే రాష్ట్ర అభివృద్ధి

కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు

విశాలాంధ్ర - ఆమదాలవలస : తెలుగుదేశం పార్టీ తోనే రాష్ట్ర అభివృద్ధి జరిగిందని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. బుధవారం కొర్లకోట కళ్యాణ మండపం లో నియోజ వర్గం ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అధ్యక్షతన మినీ మహానాడు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రామ్మోనాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, లోకేష్ నాయకత్వంలో అన్ని వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్న ఏకైక పార్టీ టిడిపి అని అన్నారు. పేదల కు కూడు, గుడ్డ, నీడ కల్పించే ఉద్దేశంతో ఏర్పడిన తెలుగుదేశం తోనే సంక్షేమ పథకాలు అమలులో అగ్ర గామిగా టిడిపి ప్రభుత్వం నిలుస్తుందన్నారు. రాష్ట్రం లో సంక్షేమ పథకాలను మొట్టమొదటి ప్రవేశపెట్టిన ఘనత స్వర్గీయ ఎన్టీ రామారావుదని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పడి గడిచిన సంవత్సర కాలం లో అభివృద్ధి పరుగులు పెడుతున్నదని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ విడతల వారీగా అమలు చేయడం జరుగుతుందని వివరించారు. ఎమ్మెల్యే పి యు సి చైర్మన్ కూన రవికుమార్ మాట్లాడుతూ తెలు గుదేశం తోనే రాష్ట్రానికి స్వర్ణ యుగమన్నారు. గత వైసిపి పాలనలో నియోజవర్గం అన్ని రంగాల్లో భ్రష్టు పెట్టించారని మండిపడ్డారు. నియోజవర్గంలో గడిచిన కాలంలో ఏమి అభివృద్ధి చేశారు బహిరంగ చర్చకు రావాలని వైసిపి నాయకులకు సవాల్ విసిరారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందు కు తీసుకొని వెళ్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మనమందరం రుణపడి ఉంటామని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం ధ్యేయంగా టిడిపి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరుద్యోగుల కోసం అనేక పరిశ్రమలను రప్పించి ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తున్నారని వివరించారు. మినీ మహానాడు పలు తీర్మానాలను ప్రవేశపెట్టారు. పాకిస్తాన్ కాల్పుల్లో వీరమరణం పొందిన వీర జవాన్లకు నివాళులర్పించారు. అంతకుముందు స్వర్గీయ తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం మినీ మహానాడు పరి శీలకుడు చంద్రశేఖర్, డిసిసి చైర్మన్ సివ్వాల సూర్య నారాయణ, ఆనేపు రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వ ప్రసాద్, రాష్ట్ర కాలింగ కార్పొ రేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, తమ్మినేని విద్యా సాగర్, మొదలవలస రమేష్, సనపల డిల్లేశ్వరరావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు తమ్మినేని సుజాత, శెట్టి పద్మ, సంపదరావు మురళీధర్, నాగళ్ళ మురళి, చాపర విజయలక్ష్మి బాయ్, నియోజవర్గం కార్య కర్తలు, టిడిపి అభిమానులు పాల్గొన్నారు.

ఎండీయు ఆపరేటర్లను తొలగించడం తగదు : రౌతు సూర్యనారాయణ, టి.తిరుపతిరావు

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : నిరంతం ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తున్న ఎండీయు ఆపరేటర్లను తొలగించడం తగదని ఎండీయు ఆపరేటర్ల సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు రౌతు సూర్యనారాయణ, ఏఐటియూసీ నాయకులు టి.తిరుపతిరావులు అన్నారు. నగరంలోని ఎన్‌జీవో హెూంలో బుధవారం ఎండీయు ఆపరేటర్ల నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 9,260 ఎండీయు ఆపరేటర్లు, 9,200 సహాయకులు పనిచేస్తున్నారని తెలిపారు. వీరు విధుల్లో చేరిన సమయంలో 72 నెలల అగ్రిమెంట్ ఉందని, ప్రస్తుతం మరో రెండేళ్ల పాటు విధుల్లో కొనసాగే అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం రాత్రిరాత్రికి అనాలోచిత నిర్ణయంతో ఆపరేటర్లను తొలగించడం సమంజసం కాదని తెలిపారు. ఇటువంటి నిర్ణయాల వలన సుమారు 18,500 కుటుంబాలు రోడ్డున పడతామయని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా కష్టకాలంలో కూడా ఒక్కో ఆపరేటర్ 1500 వందల నుంచి 2000 ఇళ్లకు వెళ్లి తమ ప్రాణాలను పణంగా పెట్టి నిత్యవసర సరుకులను అందజేశారని చెప్పారు. తమ డిమాండ్లను తక్షణమే పరిష్కరించే దిశగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. ఒక్కో ఆపరేటర్‌కు గత రెండు సంవత్సరాల కాలంగా రావలసిన అంగనవాడి మిడ్ డే మీల్స్ అమౌంట్ని వెంటనే రిలీజ్ చేయాలని, 9,500 పై చిలుకు కట్టిన ఇన్సూరెన్స్ అమౌంట్ రావల్సి ఉందని ఆ బకాయిలను తక్షణమే చెల్లించాలన్నారు. అలాగే బ్యాంకుల ద్వారా 1,90,000 రూపాయలు బకాయిలు ఈఎంఐల ద్వారా చెల్లించాల్సి ఉందని వాటిని ప్రభుత్వమే చెల్లించాలని చెప్పారు. తమను తప్పనిసరిగా తొలగించాల్సి వస్తే కార్మిక చట్టం ప్రకారం ఆరు నెలల జీతాలను ముందే చెల్లించాలని డిమాండ్ చేశారు. రాజకీయ కక్షలతో బడుగు బలహీన వర్గాలకు ఇచ్చిన ఈ వెహికల్స్ ద్వారా జీవనోపాధి సాగిస్తున్న మాపై కక్ష సాధింపు తగదన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించకుంటే 26 జిల్లాల్లోని కలెక్టరేట్ల వద్ద ధర్నా నిర్వహిస్తామని, కుటుంబాలతో సహా కలెక్టరేట్లను ముట్టడి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా ఎండియూ ప్రతినిధులు హేమ సుందర్, వరహా నరసింహులు, వెంకట్రావు, అప్పలనాయుడు, రవి, వాసు, గోపి, రామారావు, కిట్టు, శ్రీను, మాధవ్, దివాకర్, కిషోర్, వరుణ్, కిరణ్, గోవిందరాజు, అనిల్, గణేష్, శంకర్, భాస్కర్ జిల్లా నలుమూలం నుండి ఎండియు ఆపరేటర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలగా సుబలయ ఆర్అండ్ఆర్ స్కూల్

విశాలాంధ్ర - హిరమండలం : బుధవారం మండలంలో గల సుబలయ ఆర్ అండ్ ఆర్ కోరాడ కోలని మండల పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలగా స్థాయిని పెంచిన సందర్భంగా పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు బుధవారం హై స్కూల్‌లో ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేగోవిందరావు మాట్లాడుతూ విద్యారంగంలో ఎన్నో విప్లవాత్మకమైనటువంటి మార్పులు తీసుకొస్తున్న మన రాష్ట్ర విద్యా ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ బాబు చొరవతో సూదుర దూరంలో వున్న విద్యార్థులందరు ఒకే దగ్గర 10 వ తరగతి వరకు విద్యానభ్యశించే విధానాన్ని అమలు పరుస్తూ విద్యార్థుల బంగారు భవిష్యత్ కు మెట్లు వేసారన్నారు. అలాగే విద్యార్థులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బాగా చదువుకొని ఉన్నతగా రాణించాలని ఆకాంక్షిస్తూ ఉన్నతమైన శిఖరాలకు చేరుకోవాలని కొనియాడారు. ఈ సందర్భంగాస్కూల్ అప్ గ్రేడ్ కోసం అహర్నిశలు శ్రమించి న జడ్పీటీసీ పొగిరి బుచ్చి బాబు కు ఎమ్మెల్యే ఎంజిఆర్‌తో పాటు అధికారులు గ్రామస్థులు సన్మానంచేశారు. ఈ కార్యక్రమంలోజిల్లా విద్యా శాఖాధికారి డి.తిరుమల చైతన్య, యం.ఈ.ఓ కిలారి రాంబాబు, ఎంపీడీఓ ఆర్ కాళీ ప్రసాద్, తహసీల్దార్ ఎన్.హనుమంత్ రావు, సుభలయ ఆర్ అండ్ ఆర్ సర్పంచ్ లంక రోజా రాణీ, లంక వెంకటరమణ మాస్టర్, ఎంపీటీసీ చింతాడ బుడ్డెమ్మ గిరి, ఎంజిఆర్ యువసేనఅధ్యక్షులు పోతురాజు శ్రీధర్, టీడీపీ నాయకులు లాడే శ్రీకృష్ణ, పిన్నింటి అప్పన్న రెడ్డి, సాహు కారి గోవిందరావు, వివిధ గ్రామాల సర్పంచ్ లు మాజీ సర్పంచ్ లు, విద్యార్డుల తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు కూటమి నాయుకులు, గ్రామ నాయుకులు పాల్గొతన్నారు.

సైనింగ్ స్టార్ అవార్డు అందుకున్న జ్యోషిత

విశాలాంధ్ర - పలాస : రాష్ట్ర మానవ వనరుల మరియు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ నివాసం ఉండవల్లిలో సోమవారం ఆంధ్ర ప్రదేశ్ లోని ప్రభుత్వ పాఠశాలలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులతో పాటు 597 మార్కులతో పదవ తరగతిలో రాష్ట్ర రెండవ ర్యాంక్ సాధించిన మందస మండలం హరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫ్లస్ విద్యార్థిని కంచరాన జ్యోషిత తో బాటు 47 పాఠశాలల విద్యార్థులకు సైనింగ్ స్టార్ అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా జ్యోషితకు మంత్రి లోకేష్ దుస్సాలువ తో సత్కరిస్తూ బంగారు పతకాన్ని మరియు వింగ్స్ అఫ్ ఫైర్ , అటామిక్ హ్యాబిట్స్ వంటి విలువైన 9 పుస్తకాలతో ఒక కిట్టును అందజేశారు. లక్ష్యసాధనకు కష్టపడే తత్వం ఉంటే తప్పక విజయం సాధిస్తామని తన జీవితంలోని ఎదుర్కొన్న సన్నివేశాలతో మేలవింపు చేస్తూ తెలిపారు. పిల్లలు విజయం పట్ల తల్లిదండ్రుల యొక్క ప్రోత్సాహం ప్రధానమైనదని వారి కృషిని మరువలేమని కొనియాడారు. భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలల్లో సదుపాయాలు, నాణ్యతతో కూడిన విద్య ను ప్రైవేటు పాఠశాలలు అందుకోలేని స్థితికి చేర్చడానికి కృషి చేస్తున్నామని తెలియజేశారు. మారుమూల ప్రాంతాలలో చదువుతూ అత్యున్నత మార్కులు సాధించిన మీరు మిగిలిన విద్యార్థులకు ప్రేరణ కలిగించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ ,పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు పలువురు సీనియర్ ప్రభుత్వ అధికారులు మరియు జ్యోషిత తల్లిదండ్రులు కంచరాన మాధవరావు, లేపాక్షిలు పాల్గొన్నారు.

రైతాంగ సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - మందస : పలాస నియోజవర్గంలో రైతుల ఎదుర్కొంటున్న సమస్యలను పాలకులు తక్షణమే పరిష్క రించాలని రైతాంగ సాధన కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. బుధవారం హరిపురంలో పలాస నియోజకవర్గం రైతాంగ సమస్యలు సాధన కమిటీ అధ్యక్షులు మామిడి మాధవరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం అయినప్పటికి ఎన్నికలు సమయంలో జీడి బోర్డు ఏర్పాటు చేస్తామని, గిట్టుబాటు ధర కల్పించి జీడీ రైతులకు మేలు చేస్తామని ఇచ్చిన హామీలు నెరవేర్చక పోవడం దురదృష్టకరంగా భావిస్తున్నామన్నారు. జీడిపిక్క 80 కేజీలు 16000 వేలకు, రైతు భరోసా కేంద్రాలద్వారా కొనుగోలు చేయాలని,వంశధార నదీజలాలు పంటలు సాగుకు బొడ్డపాడు వేపాడు చెరువు మీదుగా, శంకు జోడు దామోదర సాగర్, సునాముది కలుపుకొని ఇచ్ఛాపురం వరకు పొడిగించాలని కోరారు.కిడ్నీ సమస్యలతో ఉద్దాన గ్రామాలలో ప్రజలు చనిపోతున్న నివారణకు ప్రభుత్వం దృఢసంకల్పంతో కృషి చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి చెరువులు పూడికలు తొలగించి ఛానల్ మరమ్మత్తు చేపట్టాలని, తిత్లీ తుఫాన్ సమయంలో సర్వం కోల్పోయిన ఒక్క పైసా కూడా అందని రైతులకు నష్టపరిహారం తక్షణమే అందేటట్లు చేయాలని కోరారు.పచ్చని చెట్లతో కలకలలాడుతూ ఉద్యానవనంలా రైతన్నలకు ఆహ్లాదాన్ని అందిస్తు కడుపునింపుతూ పిల్లలు పెళ్లిళ్లకు, చదువులకు భరోసాగా నిలుస్తున్న తోటలలో కార్గో విమానాశ్రయము పేరుతో కార్పొరేట్లకు కట్టబెట్టాలనే ప్రయత్నం మానుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొర్లె. చలపతి, దాసరి. శ్రీరాములు, తామాడ త్రిలోచన, సింహాద్రి, దుర్యోధన, మజ్జి బాబూరావు, నల్ల. హడ్డి, సోమనాదము, ముకుందరావు, నారాయణ,కొమర. వాసు గుంటు. లోఖనాదం, వీరాస్వామి, కొర్ల. హేమారావు చౌదరి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేకావసరాలు గల పిల్లల సర్వే పక్కాగా జరగాలి

మండల విద్యాశాఖాధికారి ఎల్వి ప్రతాప్

విశాలాంధ్ర - సంతబొమ్మాళి /కోటబొమ్మాళి : ప్రత్యేకావసరాలు గల పిల్లల సర్వే పక్కాగా జరగాలని మండల విద్యాశాఖాధికారి ఎల్.వి.ప్రతాప్ అన్నారు. ప్రభుత్వం సమగ్ర శిక్ష ద్వారా 18 సంవత్సరాల వయసు లోపల ఉన్న ప్రత్యేక అవసరాల పిల్లల ఇంటింటి సర్వే మండలంలోని అన్ని గ్రామాలలో ఈ నెల 13 నుంచి వచ్చే నెల 9వ తేదీ వరకు నిర్వహిస్తునట్లు చెప్పరు. ఈ సర్వే లో భాగంగా మండలంలోని దుప్పలపాడులో జరుగుతున్న సర్వే తీరును బుధవారం ఆయన పరిశీలించారు. దృష్టి లోపం గల విద్యార్థి ఎం.వినయ్ ని గుర్తించారు. అలాగే 11 మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లల్ని ఆ గ్రామంలో గుర్తించారు. ఈ సర్వేలో 0-18 సంవత్సరాల లోపు వయసు గల ప్రత్యేక అవసరాలు పిల్లలు 21 రకాల వైకల్యాలను గుర్తిస్తామన్నారు. వారిని సమీప పాఠశాలలలో చేర్పించి వారికి ప్రభుత్వం ద్వారా అందే అన్ని సౌకర్యాలను అందించడం జరుగుతుందని ఎంఈవో తెలిపారు. ప్రత్యేక అవసరాల పిల్లలు గురించి సమాచారం తెలిసినవారు ఎవరైనా సహిత విద్యా ఉపాధ్యాయులు దేవమణి, శరత్ చంద్రికలను సంప్రదించి సమాచారం ఇవ్వాలన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవోలు కోరారు. కార్యక్రమంలో సహిత విద్య ఉపాధ్యాయులు ఏ.దేవమణి, కే.శరత్ చంద్రిక, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ జి.కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

కొత్తూరు కేంద్రంలో తిరంగా యాత్ర

విశాలాంధ్ర - కొత్తూరు : ఆపరేషన్ సింధూ విజయవంతం చేసిన భారత సైనిక దళాలకు సంఘీభావంగా మండలం కేంద్రం కొత్తూరు లో మాజీ సైనికుల ఆధ్వర్యంలో బీజేపీ సారథ్యంలో తిరంగా యాత్ర ఘనంగా నిర్వహించారు వైస్ ఎంపీపీ. లోతుగడ్డ తులసి వరప్రసాదరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆపరేషన్ సింధూరంతో పాకిస్తాన్ ఏ మాత్రం భారత వైపు కన్నెత్తి చూడకుండా చేసిందన్నారు. దాడులు చేయాలనే ఆలోచన కూడా రాకుండా భారత్ పాకిస్తాన్ కు తగిన గుణపాఠం చెప్పిందని తెలిపారు అంతేకాకుండా అంతర్జాతీయ వేదికపై కూడా భారత్ పాకిస్తాన్ చర్యలను బయటపెట్టిందన్నారు. అమాయక ప్రజలపై పాకిస్తాన్ క్రోరంగా వ్యవహరించిన తీరు విధానం భారత ఎప్పటికీ మర్చిపోలేదన్నారు అనంతరం భారతదేశం మాజీ సైనికులకు, సైనికులకు ఘనంగా సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు సైనికులు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. బీజేపీ మండల కమిటీ అధ్యక్షులు బురాడ భాస్కరరావు తిరంగి యాత్ర ఉద్దేశాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో అందరూ కలిసి భారత్ మాతాకీ జై, హిందుస్థాన్ జిందాబాద్, పాకిస్తాన్ ముర్దాబాద్ అంటూ నినాదాలు చేశారు.

మాజీ మంత్రి ధర్మానకు డా. సీదిరి శుభాకాంక్షలు

విశాలాంధ్ర - పలాస : మాజీ రెవెన్యూ శాఖ మంత్రి ప్రసాదరావు జన్మదినం సందర్భంగా బుధవారం మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పలాస నియోజకవర్గం పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈయన వెంట వజ్రపుకొత్తూరు ఎంపీపీ ప్రతినిధి ఉప్పరపల్లి ఉదయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

రాణిగాం వద్ద రోడ్డు ప్రమాదం.. యువకుడు మృతి

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట మండలం రాణిగాం గ్రామం వద్ద మంగళవారం రాత్రి ఎదురెదురుగా వచ్చిన రెండు బైక్‌లు ఢీకొనడంతో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసుల సమాచారం మేరకు రాణిగాం జంక్షన్ వద్ద మందస మండలం మర్రిపాడు గ్రామానికి చెందిన బొడ్డ మురళి (31) సోంపేట మండలం మామిడిపల్లికి చెందిన ధనుంజయ మోటార్ సైకిళ్లపై అతివేగంగా వచ్చి ఢీకొనడంతో మురళి తీవ్ర గాయాలతో ఘటన

స్థలంలోనే మృతి చెందారు. ధనుంజయకు తీవ్ర గాయాలు కావడంతో సోంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బారువ ఎస్సై హరిబాబు నాయుడు ఘటనా స్థలాన్ని పరిశీలించి మురళి మృతదేహాన్ని హరిపురం సామాజిక ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మావోయిస్టు అగ్రనేత కేశవరావు మృతితో ఉలిక్కిపడిన సిక్కోలు

- నారాయణపూర్ ఎన్‌కౌంటర్‌లో కేశవరావు మృతి
- గ్రామ స్థాయి నుంచి విప్లవ అగ్రనేత స్థాయికి నంబాల
- దశాబ్దాలుగా పోరాటమే ఆయన జీవితం
- ఎన్నో దాడులలో ఆయన పాత్ర ప్రధానం
- కేశవరావు పై భారీ రివార్డు
- ఆయన జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటున్న స్నేహితులు, గ్రామస్తులు
- కేశవరావు మృతిపై స్వగ్రామంలో విషాదఛాయలు

జియ్యన్నపేట గ్రామంలో కేశవరావు ఇల్లు

కేశవరావు ఫైల్‌ఫోటో:

విశాలాంధ్ర - టెక్కలి: దశాబ్దలకాలంగా మావోయిస్టులు ప్రధాన పాత్ర పోషిస్తున్న నంబాల కేశవరావు చత్తీఘఢ్ నారాయణపూర్ లో జరిగిన దాడిలో మృతి చెందిన వార్త నేపథ్యంలో ఒక్కసారిగా శ్రీకాకుళం జిల్లా గ్రామాలు ఉలిక్కిపడ్డాయి.

వివరాల్లోకి వెళితే... మావోయిస్ట పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి, అగ్ర నేతలలో ఒకరైన నంబాల కేశవరావు (70) అలియాస్ బసవరాజ్ అలియాస్ గంగన్న అని పలు పేర్లతో పిలుస్తుంటారు. శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం జియన్నపేట కు చెందిన కేశవరావు తొలిత కమ్యూనిస్టు ఉద్యమం ద్వారా రాజకీయాల్లోకి ప్రవేశించి అనంతరం విప్లవోద్యమం వైపు ఆకర్షితుడై జీవితాంతం ఆ ఉద్యమానికే అంకితమయ్యారు. దశాబ్దాల విప్లవోద్యమ జీవితంలో కింద స్థాయి కార్యకర్త నుంచి అగ్రనేత వరకు ఎదిగారు. నాటి పీపుల్స్ వారి నుంచి నేటి మావోయిస్టు పార్టీ వరకు వాటి ఉద్యమాల నిర్మాణంలో, దాడులలో ప్రధాన పాత్ర వ్యవహరించారు.

ఆయన విద్యార్థి దశ వివరాలలోకి వెళితే...

శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం జియన్నపేట గ్రామంలో ఒక సామాన్య కుటుంబంలో 1955లో నంబాల కేశవరావు జన్మించారు. ఆయన తండ్రి వాసుదేవరావు ఉపాధ్యాయుడిగా పనిచేసేవారు. తల్లి వరలక్ష్మమ్మ, ఏకైక సోదరుడు ఢిల్లీశ్వరరావు (రిటైర్డ్ పోర్ట్ చైర్మన్), అక్క చెల్లెల్లు ఉష, జలజ, సత్యవతి ఉండేవారు. అయితే కేశవరావు విద్యార్థి దశలో మంచి కబడ్డీ క్రీడాకారుడీగా పేరుపొందారు. ఆయన ప్రాథమిక విద్యాభాష్యం ప్రైమరీ తలగాం నౌపడ పాతశాలలో పూర్తిచేసి ఇంటర్మీడియట్, డిగ్రీ టెక్కలిలో పూర్తి చేశారు. డిగ్రీ చదువుతున్న సమయంలో ప్రథమ సంవత్సరం అనంతరం కేశవరావుకు వరంగల్ లో రీజనల్ ఇంజనీరింగ్ కళాశాల నుండి బీ.టెక్ ఉత్తీర్ణతులయ్యారు. అనంతరం ఆయన అప్పటినుండి వామపక్ష విద్యార్థి రాజకీయాలలో చురుకుగా ఉండేవారు మరియు సిపిఐ - ఎంఎల్ (పీపుల్స్ వార్) తో అనుబంధం మొదలైంది. ఈ తరుణంలోనే నంబాల కేశవరావు 1970లో విప్లవ రాజకీయాలలోకి వెళ్లిపోయారు. అప్పటనుండి తన కుటుంబ సభ్యులకు తన స్వగ్రామానికి దూరమయ్యారు. ఇంతవరకు ఆయన పెళ్లి చేసుకోకుండా ఆజన్మ బ్రహ్మచారిగా ఉన్నట్లు గ్రామస్తులు చెబుతున్నారు. మావోయిస్టు పార్టీలో పని చేస్తూ యుద్ధాంతరంలోనూ ఐఈడి వంటి పేలుడు పదార్థాలు తయారులోనూ మంచి నైపుణ్యం సాధించారు. తూర్పుగోదావరి, విశాఖలో మావోయిస్టు పార్టీలో పని చేశారు. మొదటి సిపిఐఎం పీపుల్స్ వార్ గ్రూపు కేంద్ర కమిటీ సభ్యుడుగా కీలక పాత్ర పోషించిన ఆయన 2004లో పీపుల్ వార్, మావోయిస్టు కమ్యూనిస్టు సెంటర్ విలీనం తరువాత సిపిఐ మావోయిస్టు పార్టీ వ్యవస్థాపకులు లో ఒకరిగా ఉన్న ఆయన ఆ పార్టీలో అంతగ్రతగా సెంట్రల్ మిలటరీ కమిషనర్‌ను ఏర్పాటు చేసి దానికి అధ్యక్షుడిగా వ్యవహరించారు. అనంతరం 1987లో వివిధ మావోయిస్టులతో పనిచేస్తూ బస్తర్ అడవులలో శ్రీలంక తమిళ్ తీవ్రవాది గ్రూప్ అయినా ఎల్ టీ టీ ఈ నిపుణుల ద్వారా గెరిల్లా దాడులు, పేలుడు పదార్థాల ప్రయోగంలో శిక్షణ పొందారు. ముప్పాల లక్ష్మణరావు అలియాస్ గణపతి రాజీనామ తరువాత నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు అలియాస్ గంగన్న పార్టీకి సుప్రీం కమాండర్ అయ్యారు.

వివిధ దాడులోనూ ఆయన పాత్ర...

చత్తీఘడ్, మహారాష్ట్ర, ఒడిస్సా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జరిగిన దాదాపు అన్ని నక్సలైట్ దాడులు వెనుక నంబాల కేశవరావు ప్రధాన పాత్ర ఉందని భావిస్తున్నారు.2003లో తిరుపతిలోని అలిపిరి వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై జరిగిన క్లైమూర్ మైన్ దాడి సూత్రధారి కేశవరావే. ఆ దాడిలో చంద్రబాబు తృటిలో ప్రాణా పాయం నుంచి తప్పించుకున్నారు. 2010లో దంతెవాడలో మావోయిస్టు దలాల జరిపిన దాడిలో 76 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు మరణించారు. అదే ఏడాది జిరామ్ ఘాట్ లో జరిపిన దాడిలో చత్తీఘడ్ రాష్ట్ర మాజీ మంత్రి మహేంద్ర కర్మ, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు నందకుమార్ సహాయం 27 మంది మృతి చెందారు. 2018లో విశాఖ జిల్లా అరకు ఎమ్మెల్యే సర్వేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సీవేరి శ్యామలపై దాడి చేసి హతమార్చిన ఘటనలోనూ ఆయనే కీలక వ్యక్తి అని పోలీసులు చెబుతున్నారు. ఇలా మరెన్నో మావోయిస్టులు దాడిలలో ఆయన ప్రధాన పాత్ర పోషిస్తూ ఉండే వాళ్లని చెబుతున్నారు. నంబాల కేశవరావు తలపై భారీ రివార్డ్... తొలుత పీపుల్స్ వార్, ఆ తర్వాత సీపీఐ మావోయిస్టు పార్టీలో అత్యున్నత పదవులు చేపట్టి.. సాయుధ భద్రతా బలగాలపై అనేకదాడులు చేసిన కేశవరావు తన జీవితంలో ఒక్కసారి మాత్రమే అరెస్టయ్యారు. 1980లో రాడికల్ స్టూడెంట్స్ యూనియన్ (ఆర్ఎస్యూ), అఖిల భారత విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) సంఘాల మధ్య శ్రీకాకుళంలో ఘర్షణ జరిగినప్పుడు కేశవరావును పోలీసులు అరెస్టు చేశారు. అయితే విప్లవోద్యమంలోకి వెళ్లిన తర్వాత మాత్రం ఒక్కసారి కూడా పోలీసులకు చిక్కలేదు. అందువల్లే ఎన్నో కేసుల్లో నిందితుడిగా ఉన్న కేశవరావు తలకు ప్రభుత్వాలు వెలకట్టాయి. మొదటి రూ.10 లక్షలతో మొదలైన, 2013 సంవత్సరం కల్లా 19 లక్షలు కాగా అది క్రమ క్రమంగా పెరుగుతూ ఆ రివార్డు ప్రస్తుత రూ.కోటిన్నరకు చేరింది. చివరికి ఎదుర కాల్పులలో మృతి చెందినట్లు తెలుపుతున్నారు.

కుటుంబ సభ్యులు మాటలు ఇలా ఉన్నాయి...

మావోయిస్టులో చేరిన తరువాత నంబాల కేశవరావు స్వగ్రామం తో పాటు కుటుంబ సభ్యులకి దూరం కావడం కూడా వాస్తవమే అని అంటున్నారు. 1970లో చేరిన తరువాత స్వగ్రామం కి రాలేదని, అలాగే కేశవరావు పలు దాడిలలో మృతి చెందినట్లు కూడా ఎన్నోసార్లు వార్తలు వచ్చాయని, కానీ మృతి చెందలేదని, మరి ఇప్పుడు కూడా మృతి చెందాడో లేదో అని.. నమ్మలేకుండా ఉన్నామని చెబుతున్నారు. ఇప్పటివరకు కేశవరావు మృతి చెందినట్లు తమకు ఎలాంటి సమాచారం కూడా అందలేదని, మృతదేహం ఫోటోలు గాని పంపించలేదని కుటుంబ సభ్యులు అంటున్నారు. జియ్యన్నపేట గ్రామంలో కేశవరావు కుటుంబ సభ్యులు నివసిస్తున్న గృహంలో ఎవరూ లేక తాళాలు వేసి ఉంది. కుటుంబ సభ్యులు అందరూ విశాఖలోనే నివాసం ఉంటున్నారు. కేశవరావు సొంత తల్లి మరణించగా, తన పినతల్లి భారతమ్మ విశాఖలోనే ఉంటుంది. తనకున్న ఇద్దరు సోదరులు విశాఖలోనే నివాసం ఉంటున్నారు. తన సోదరుడైన రాంప్రసాద్ ని ఫోన్ ద్వారా సంప్రదించగా తమకు అధికారుల నుండి ఎటువంటి సమాచారం లేదని ఆయన పేర్కొన్నారు. ఆయన మరణ వార్తలను కుటుంబ సభ్యులు మరణాన్ని ధ్రువీకరించిన తర్వాత తమ స్వగ్రామానికి తీసుకు వస్తారా... లేక చదివిన వరంగల్ తీసుకువెళతారా అనేది చర్చనీయాంశంగా మారింది.

మద్యం గొలుసు దుకాణాల ద్వారా ప్రభుత్వానికి మాయని మచ్చ

- సంబంధిత అధికారులు చలించిన వైనం - అధికార పార్టీ అండతో వ్యాపారాలు జోరు

విశాలాంధ్ర - జలుమూరు : రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నరసన్నపేట నియోజకవర్గం జలుమూరు మండలం చల్లవానిపేట జలుమూరు కొమ్మనా పల్లి గ్రామాల్లో మద్యం దుకాణాల ద్వారా రోజురోజుకు విచ్చలవిడిగా విక్రయాలు జరుపుతున్నా అడిగిన నాధుడు లేడు పట్టించుకునే వాడు కురువయ్యాడని అనేక గ్రామాల్లో విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వానికి మాయని మచ్చ అని అంటున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 10 షాపులో అదనంగా ఇస్తే నచ్చినంత మందు షాపులు వారిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. మండలంలో సుమారు వందకు పైగా గొలుసు దుకాణాలు ఉన్నాయని ప్రతి గ్రామంలో 5 నుండి 10 వరకు బాహాటంగా అమ్మకాలు సాగిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా అధికార పార్టీపై ఈ విక్రయాలు కొన్ని ఇబ్బందులు కలిగించే విధంగా ఉన్నాయని రాజకీయవేత్తలు అంటున్నారు. గతంలో ఇటు పోలీసు అటు ప్రొబిషన్ అధికారులు పర్యవేక్షించి ఇటువంటి వారిపై చర్యలు చేపట్టే వారిని నేడు ఈ ప్రాంతంలో అధికారులు కనీసం చర్యలు చేపట్టడం లేదని విమర్శలు ఉన్నాయి. గొలుసు దుకాణాలపై సంబంధిత కోటబొమ్మాళి ప్రొబిషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ని వివరణ కోరగా ఆమె మౌనం దాల్చడం ఇది ప్రభుత్వం పాలసీ అనే విధంగా సమాధానం ఇవ్వడం ఆశ్చర్యకరం. ఇప్పటికైనా జిల్లాస్థాయి అధికారులు పాలకులు స్పందించి పెరుగుతున్న గొలుసు దుకాణాలు కాస్త అదుపు చేస్తే బాగుంటుందని పలువురు విమర్శిస్తున్నారు.

జీడికి గిట్టుబాటు ధరపై ఇచ్చిన హామీ అమలు చేయాలి

విశాలాంధ్ర - పలాస : జీడి పిక్కలు 80 కేజీల బస్తా కు 16 వేల రూపాయలు ధర కల్పించి ప్రభుత్వమే రైతు సేవా కేంద్రాలు ద్వారా కొనుగోలు చేయాలని ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి వెంటనే ప్రకటన చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె మోహన రావు, జీడి రైతు సంఘం జిల్లా కన్వీనర్ టి.అజయ్ కుమార్ లు డిమాండ్ చేశారు. బుధవారం పలాసలో జీడి రైతు సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన పత్రిక విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జీడికి గిట్టుబాటు ధర, జీడి కార్పొరేషన్ ఏర్పాటు పై కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని అన్నారు. ఎన్నికలలో వాగ్దానం చేసి సంవత్సరం కావస్తున్నా ఇచ్చిన హామీ నెరవేరలేదని అన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కె అచ్చన్నాయుడు అన్ని పంటలకు అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు తయారు చేసినట్లు ఇటీవల ప్రకటన చేశారని, అందులో జీడి పంటపై ఎటువంటి అభివృద్ధి చర్యలు చేపడతారో లేక పోవడం విడ్డురంగా ఉందని అన్నారు. విదేశీ పిక్కలు దిగుమతి వల్ల స్థానిక పిక్కలు కొనుగోలు విషయంలో దళారులు, వ్యాపారులు రైతులను దగా చేస్తున్నారని, అందుకే స్థానిక పిక్కలు కొనుగోలు చేసిన తరువాతనే విదేశీ పిక్కలు దిగుమతికి అనుమతివ్వాలని కోరారు.జీడి పంటని వాణిజ్య పంటగా చెప్పి గిట్టుబాటు ధర పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా ఉన్నాయని అన్నారు. అందుకే జీడి పంటను కేంద్ర మద్దతు ధరల జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. గత మూడు నాలుగు సంవత్సరాలనుండి జీడి రైతంగం ఆందోళన చేస్తున్నా గత ప్రభుత్వం గాని, ప్రస్తుత ప్రభుత్వం గానీ జీడి రైతుల సమస్యలు పట్టించుకోక పోవడం దొచనీయమని అన్నారు. ప్రస్తుత పాలకులు మా ప్రభుత్వం వస్తే జీడికి గిట్టుబాటు ధర, జీడి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని చెప్పిన మాట తుంగలో తొక్కేశారా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా జీడి కి గిట్టుబాటు ధర కల్పించేందుకు చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ నెల చివరి వారం నుండి దశలవారి పోరాటానికి జీడి రైతంగాన్ని సన్నద్ధం చేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశంలో జీడి రైతు సంఘం నాయకులు బత్తిని లక్ష్మీనారాయణ,టి రాజు, డి తారకేశ్వరరావు, జె సంతోష్, టి తాతరావు, ఎన్ గణపతి తదితరులు పాల్గొన్నారు.

మెగా ఉద్యోగ మేళాకు విశేష స్పందన

విశాలాంధ్ర - రణస్థలం : రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో జాబ్ మేళాలు నిర్వహించాలని ఇచ్చిన ఆదేశాల మేరకు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనలో భాగంగా ఎచ్చెర్ల అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి రణస్థలం లోని ఎన్ఈఆర్ స్కూల్ అఫ్ ఎక్సెలెన్స్ ఆవరణంలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ మెగా జాబ్ మేళాకి 21 ప్రైవేటు సంస్థల ప్రతినిధులు హాజరయ్యి ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగింది. దీనిలో 781 మంది ఇంటర్వ్యూలకు హాజరుకాగా అందులో 302 మంది వివిధ కంపెనీలలో ఎంపిక అవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్య అతిథి గా విచ్చేసిన ఎచ్చెర్ల శాసన సభ్యులు నడుకుదుటి ఈశ్వరరావు మాట్లాడుతూ జాబ్ మేళా కి హాజరైన ప్రతి నిరుద్యోగ యువత ఈ ఉద్యోగ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని సూచించారు. గతంలో అభ్యర్థులు కంపెనీల చుట్టూ తిరుగుతూ ఉదోగాల కోసం నిరీక్షణ చేయాల్సి వచ్చేదని కానీ ఇప్పుడు నైపుణ్యాభివృద్ధి సంస్థవారి ఆధ్వర్యం లో కంపెనీలే మన వద్దకు వచ్చి వారికి కావాల్సిన అభ్యర్థులను ఎంపిక చేసుకునే విధంగా పరిస్థితులు మెరుగుపడ్డాయని తెలిపారు. అదేవిధంగా జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి యు. సాయి కుమార్ మాట్లాడుతూ ఏ రంగంలో ఉద్యోగ అవకాశం వచ్చినా సరే దూరం తో సంబంధం లేకుండా అభ్యర్థులు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగపరచుకావాలని కోరారు. ముందు ఉద్యోగం చేరి తర్వాత ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉపాధి అధికారి సుధ, సెట్‌శ్రీ సీఈవో ప్రసాదరావు, ఎడి డిసెబుల్డ్ కవిత, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి యు.సాయి కుమార్, ఎన్ఈఆర్ సంస్థల డైరెక్టర్ తేజ, ఇతర ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బంది, మరియు ఎన్ఈఆర్ స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

27న శ్రీకాకుళ అమరవీరుల సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - పలాస : శ్రీకాకుళ ఉద్యమంలో అమరులైన కామ్రేడ్ పంచాది. కృష్ణమూర్తి, శృంగవరపు నరసింహులు, బైనపల్లి పాపారావు, దున్న. గోపాల రావు, నిరంజన్ సాహులను 1969 మే 27న ఆనాటి పాలకులు పట్టుకొని ఎన్ కౌంటర్ పేరుతో కాల్చి చంపారని, ఈనాటికి ఎన్ కౌంటర్‌ల పరంపర, బూటకపు ఎన్ కౌంటర్లు కొనసాగుతా ఉన్నాయని ప్రజా సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకాకుళం అమరవీరుల జ్ఞాపకార్థం 1990లో వివిధ విప్లవ సంస్థలు, బొడ్డపాడు పరిసర ప్రాంత ప్రజలు ఇతర రాష్ట్రాల ప్రజల సహకారంతో అమరవీరుల స్మారక భవనం నిర్మాణం చేయడం జరిగిందని ఆనాటి నుండి అన్ని విప్లవ సంస్థలకు ఆహ్వానించి స్మారక సభలు నిర్వహించే ఆనవాయితీలలో భాగంగా మే 27న శ్రీకాకుళం అమరులను స్మరించుకుందామని పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం బొడ్డపాడు లో అమరవీరుల సభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్మారక కమిటీ కన్వీనర్ జోగి. కోదండ రావు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి వంకల మాధవరావు, లిబరేషన్ నాయకులు దుశ్యాంత్, మద్దిల. రామారావు, పిడిఎం రాష్ట్ర నాయకులు సాలిని వీరాస్వామి, పికేఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మద్దిల. ధర్మారావు, పుచ్చ దుర్యోధన, ఏఐకేఎంఎస్ నాయకులు గోరకల బాలకృష్ణ, అమరుల బంధుమిత్రుల సంఘం నాయకులు తామాడ త్రిలోచనారావు, మురిపింటి గంగయ్య, సారా జగన్, దాసరి శ్రీరాములు, మోహిని, అప్పయ్య, బాలరాజు పోతనపల్లి అప్పారావు, ఆర్ మాధవరావు, రాపాక ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాల మంజూరుపై హర్షం..ప్రభుత్వ విప్ అశోక్‌కు సత్కారం

విశాలాంధ్ర - కవిటి : కవిటి మండలం పెద్దకర్రివాని పాలెం గ్రామానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో ఆ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. దీనికి కృషి చేసిన ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్,మండల విద్యాశాఖాధికారి ధనుంజయ మజ్జిలను బుధవారం రామయ్య పుట్టుగలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పి.పాపారావు, మాజీ జడ్పీటీసీ పొందల కృష్ణారావు, ఎస్ఎంసీ చైర్మన్ కర్రి డిల్లేసు, మాగుపల్లి గణపతి, కర్రి దేవరాజు, కర్రి. కేశవరావు, యు.జోగారావు,ఎన్. ప్రకాష్,ఆర్.మోహన్ తదితరులు పాల్గొన్నారు.

బదిలీ ఉద్యోగులకు ఘన సన్మానం

విశాలాంధ్ర - సోంపేట/కంచిలి : కంచిలి మండలం పెద్దశ్రీరాంపురం గ్రామం సచివాలయం నుంచి బదిలీపై వెళ్లిన ఇద్దరు ఉద్యోగులను టీడీపీ కార్యదర్శి, మాజీ సర్పంచ్ మాదిన రామారావు బుధవారం దుశ్శాలువలు కప్పి సత్కరించారు. సచివాలయం ద్వారా విశేష సేవలందించిన సెక్రటరీ వినోద్, కంప్యూటర్ ఆపరేటర్ సాంబమూర్తిలను సన్మానించి వారి సేవలను కొనియాడారు.

టెన్త్‌లో 592 మార్కులు సాధించిన శిరీష కు మంత్రి లోకేష్ అభినందనలు

విశాలాంధ్ర - జలుమూరు : మండలం కర్వంజా ఏపీ మోడల్ స్కూల్‌లో ఇటీవల పదవ తరగతి పరీక్ష ఉత్తీర్ణతలో 592 మార్కులు సాధించిన రావాడ హిమ శిరీష కు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బుధ వారం తన క్యాంపు కార్యాలయంలో సన్మా నించారు. విద్య ఉద్యోగాల్లో మహిళలు ముందడుగు వేయాలని ఆనాడే రాష్ట్ర దేశ భవిష్యత్తులో బాగుంటాయని ఆయన అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో శిరీష తల్లి తండ్రి గోవిందరావు సత్యవతి పాల్గొన్నారు. పాఠశాలకు ఈ ఏడాది పదవ తరగతిలో మంచి మార్కులు తెచ్చి రాష్ట్రంలో గుర్తింపు తెచ్చిన శిరీష కు ప్రిన్సిపాల్ డబ్బీరు గణేష్ పట్నాయక్ సిబ్బంది అభినందించారు.

ఘనంగా భానోజీ నాయుడు పుట్టినరోజు వేడుకలు

35 కుటుంబాలకు నిత్యావసర సరుకులు, నగదు వితరణ



విశాలాంధ్ర - రణస్థలం : మండల కేంద్రం రణస్థలం పంచాయతీ సర్పంచ్ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు టిడిపి సీనియర్ నాయకులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు పుట్టినరోజు వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో ఉన్న 33 పంచాయితీల్లో ఉన్న నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులతో పాటు ఐదు వేల రూపాయలు ప్రతి ఒక్కరికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విజయనగరం పార్లమెంటరీ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, స్థానిక శాసన సభ్యులు నడుకుదుటి ఈశ్వరరావు, శ్రీకాకుళం శాసన సభ్యులు గొండు శంకర్ బానోజీ తనాయుదుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ బానోజీనాయుడు ప్రజలకు చేసిన సేవలను వారు కొనియాడారు. అలాగే ఈ కార్యక్రమానికి మండలంలో ఉన్న టిడిపి నాయకులు కార్యకర్తలతో పాటు ఎచ్చెర్ల నియోజకవర్గం పరిశీలకులు అన్నెపు రామకృష్ణ, నాలుగు మండలాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మధ్య ఘనంగా పుట్టినరోజులు వేడుకలు జరుపుకొన్నారు.

ఖరీఫ్ సీజన్‌కు వంశధార కాలువల ద్వారా సాగునీరు అందేనా?

విశాలాంధ్ర - జలుమూరు : రాష్ట్రంలో రుతుపవనాలు చేరువవుతున్న సమయంలో ఈ ఖరీఫ్ సీజన్ దగ్గరవుతున్న కొలది కాలువ ద్వారా సాగునీరు అందినా లేదా అనే ఆశ్చర్యంలో రైతులు ఆందోళన చెందుతున్నారు. వంశధార ప్రధాన ఎడమ కాలువ మరమ్మతులకు గురికాగా దానికి అనుసంధానంగా ఉన్న పిల్ల కాలువలు పూర్తిస్థాయిలో మరమత్తులుకు గురయ్యాయి. ముఖ్యంగా పెద్దదూగం జంక్షన్ నుండి నరసన్నపేటకు వెళ్లే మెయిన్ ఛానల్ పూర్తిగా అధ్వానంగా తయారయింది. పెద్దదూగాం జంక్షన్ లోగల భారీషట్రాలు ఇతర చిన్నపాటి షట్టర్లు పూర్తిగా పాడైనందున ఇవి పని చేయకపోతే రైతులకు నానా అవస్థలు తప్పవని పలువు రైతులు వాపోతున్నారు. తలుపులు పూర్తిగా తృప్పు పట్టి నందున ఇవి సక్రంగా పనిచేస్తాయో లేవో అని రైతుల ఆందోళన చెందుతున్నారు. అధికారులు ప్రత్యేక సమావేశాలు పెట్టిన గ్రామస్థాయిలో ఈ సమస్యను పరిశీలించి న్యాయం చేయవలసిన బాధ్యత అధికారులపై ఉందని పలు రైతులు అంటున్నారు. ఖరీఫ్ సీజన్ రాకముందే వీటిని మరమ్మత్తు చేయాలని కోరుతున్నారు.

ఆంజనేయ జయంతి ఉత్సవాలకు ముస్తాబైన పలు దేవాలయాలు

విశాలాంధ్ర - జలుమూరు : గురువారం జరిగే శ్రీ ఆంజనేయ స్వామి జయంతి ఉత్సవాలు పర్వదినం సందర్భంగా సారవకోట జలుమూరు మండల పరిధిలో ఉన్న పలు ఆంజనేయ స్వామి ఆలయాలు పూజలు అందుకునేందుకు ముస్తాబయ్యాయి. మండల కేంద్రం సారవకోట ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న సువర్చల సహిత ఆంజనేయస్వామి అద్భుతంగా అలంకరించబడ్డారు. కమిటీ సభ్యులు సహకారంతో ఆలయ అర్చకులు సారవకోట సోమేశ్వరరావు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు ఏర్పాటుకు సిద్ధమైంది. గురువారం తెల్లవారి నుండి ప్రత్యేక పూజలు చేపట్టేందుకు సిద్ధం చేసినట్లు అర్చకులు తెలిపారు. అలాగే జలుమూరు జోనంకి పలు గ్రామాల్లో ఆలయాలు పూజలు అందుకునేందుకు సిద్ధం చేశారు.

ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు



విశాలాంధ్ర - ఆమదాలవలస : ఆమదాల వలస మండలం గాజులకొల్లి వలస గ్రామపం చాయతీ కామిరెడ్డిపేట గ్రామంలో శ్రీ అభయ ఆంజ నేయ స్వామి వారి ఆలయ వార్షికోత్సవాలు ధర్మకర్త కామిరెడ్డి నరసింహారావు ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్నాయి. మూడు రోజులపాటు నిర్వహించే ఈ ఉత్సవాల్లో భాగంగా బుధవారం స్వామి వారికి సుప్ర భాత సేవ, విగ్నేశ్వర పూజ, అఖండ దీపారాధన, స్వామివారి పూజా సంకల్పం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల ఆధ్వర్యంలో పుణ్యాహవ చనం, కలసస్థాపన, సింధూర, తమలపాకులతో అర్చనలు నిర్వహించారు. అనంతరం ఆలయం ప్రాంగణం లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఏడాది ఘనంగా నిర్వహించే ఈ ఉత్సవాలు ఈ ఏడాది భక్తుల సహకారంతో వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో గ్రామ పంచాయతీకి చెందిన భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఉత్సవాల్లో భాగంగా గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ధర్మకర్త నర్సింగరావు తెలియజేశారు. ఈ పూజల్లో భక్తులు పాల్గొనాలని కోరారు.

రాంబాబు కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ రామ్మోహన్‌నాయుడు

విశాలాంధ్ర - పోలాకి : పోలాకి సర్పంచ్ ప్రతినిధి తెలుగు దేశం పార్టీ రైతు కార్యదర్శి యూనిట్ ఇన్చార్జి లుకలాపు రాంబాబు ఇటీవల అనారోగ్యంతో మర ణించారని వార్త తెలుసుకొని విమా నయాన శాఖ కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు బుధవారం రాంబాబు కుటుంబాన్ని ఓదార్చి పరా మర్శించారు. రాంబాబు మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటని అభిప్రాయపడ్డారు. ప్రతీ కార్యక్రమంలో రాంబాబు ముందు వరుసలో ఉండే వారని కితాబ్ ఇచ్చారు. పార్టీకి అండదండలుగా ఉన్నవారికి హై కమాండ్ ఎల్లప్పుడూ గుర్తిస్తుందని చెప్పారు. ఇందులో భాగంగా రాంబాబు కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందని అన్నారు. రాంబాబు భార్య కల్పనకు తల్లి రాజులమ్మకు మనో ధైర్యాన్ని చెప్పి ఓదార్చారు. కుమారులను కూడా రామ్మోహన్ నాయుడు హత్తుకున్నారు. అనంతరం రాంబాబు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మాజీ డిసిసిబి చైర్మన్ డోల జగన్, మండల నాయకులు ఎం వెంకటప్పలనాయుడు, బైరి భాస్కర్ రావు, బగ్గు అర్చన, విశ్రాంత డీఈవో ఆబోతుల ప్రభాకర్ రావు, విశ్రాంతి ఎడిషనల్ ఎస్పీ కర్ణం సత్యనారాయణ, ప్రజా ప్రతినిధులు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీకి నివాళులు

విశాలాంధ్ర - సోంపేట : భారత మాజీ ప్రధాని దివంగత రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా సోంపేటలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూడి కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో రాజీవ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా కిరణ్‌కుమార్ మాట్లా డుతూ టెలీకమ్యూనికేషన్ రంగంలో సరికొత్త ఆవిష్కరణలను ప్రారంభించిన ఘనత రాజీవ్ గాంధీదేనని అన్నారు. భారతదేశం శాస్త్ర సాంకేతిక రంగాల్లో కొత్త పుంతలు తొక్కడానికి రాజీవ్ గాంధీ పునాది వేశారని పేర్కొన్నారు.

అభయాంజనేయ విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే అశోక్

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట మండలం సుంకిడి గ్రామంలో బుధవారం నిర్వహించిన శ్రీఅభయాంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం వైభవంగా జరిగింది. కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు మద్దిల నాగేశ్వరరావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సూరాడ చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

కిరణా షాపులలో నార్కొటిక్ డాగ్ తనిఖీలు

విశాలాంధ్ర - కవిటి : కవిటిలో ఎస్ఐ రవివర్మ ఆధ్వర్యంలో పోలీసులు కవిటి బజారులోని కిరణాషాపులు, ఇతర దుకాణాలలో గంజాయి, ఇతర మత్తుపదార్థాలు అమ్మకాలు, రవాణాపై నార్కొటిక్ డాగ్ తనిఖీలు నిర్వహించారు. కవిటిలో అన్ని షాపులల్లో కూడా తనిఖీలు చేసారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గంజాయి, ఇతర మత్తుపదార్థాలు అమ్మకాలు నిర్వహిస్తే వారిపై చట్టపరమైన చర్యలతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

భూ అడంగల్ రావటం లేదు..



విశాలాంధ్ర - కొత్తూరు : బ్యాంక్ ఇతర అవసరాలు కోసం ఆన్లైన్ లో ప్రయత్నిస్తే అదంగెల్ కాఫీలు రావటం లేదు అని తహసీల్దార్ బాలకృష్ణకు మండలం ఒంద్రుజోల గ్రామస్థులు వినతి పత్రాన్ని అందజేశారు పి.ఏ.సి.ఎస్ మాజీ చైర్మన్ చింతాడ సూర్య నారాయణ, మాజీ ఎంపీటీసీ కృష్ణమూర్తి తదితర రైతులు వినతి పత్రం అందజేసి ఈ సమస్య పరిష్కరించాలని కోరారు.